

వివరాలు మెయిన్‌లో

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 31 మే , 2025 | పేజీలు : 06

# భార్య ముందే చావబాదుడు

### మనస్థాపంతో పోలీస్ స్టేషన్ ఎదుటే భర్త ఆత్మహత్యయత్నం

### బయటికి పొక్కకుండా జాగ్రత్తపడ్డ పోలీసులు




**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** భార్య ముందే భర్తను ఎస్ఐ చావబాదు. దీంతో మనస్థాపానికి గురైన భర్త పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల ముందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం బయటికి పొక్కకుండా పోలీసులు జాగ్రత్త పడ్డారు. చికిత్స కోసం సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటన సూర్యాపేట నియోజకవర్గంలోని పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెన్‌పహాడ్ మండలంలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన నాగార్జున అనే వ్యక్తిపై అతని భార్య అనుషా వరకట్నం కోసం వేదిస్తున్నాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నాగార్జునను స్టేషన్‌కు విచారణకు తీసుకవచ్చారు. ఎస్ఐ గోపికృష్ణ అతనిని భార్య ముందే చావబాదాడు. దీంతో మనస్థాపానికి గురైన నాగార్జున గురువారం సాయంత్రం స్టేషన్ నుండి బయటకు వచ్చి పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం బయటకు పొక్కకుండా పోలీసులు జాగ్రత్తపడి హుటాహుటిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ఈ విషయాన్ని ఎస్ఐ గోపికృష్ణను వివరణ కోరగా తాను నాగార్జునపై చెయ్యి చేసుకోలేదని భార్య భర్తలు కలిసి ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చి గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు చెప్పారు.

### ఈ ఎస్ఐ రూటే సపరేటు

### ఎవరి మాట వినడు ఈ క్రిష్ణయ్య

పెన్‌పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ రూటు సపరేటు అంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. సీతయ్య సినిమాలో నటుడు నందమూరి హరికృష్ణ ఎవరి మాట వినడు ఈ సీతయ్య... అనే డైలాగును ఈ క్రిష్ణయ్య అనుసరిస్తున్నాడు. స్టేషన్‌కు వచ్చిన బాధితులల నుండి ఫిర్యాదు స్వీకరించిన తరువాత అధికార, ప్రతిపక్ష నాయకులు చెప్పిన విధంగా వాటిపై స్పందిస్తున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణ అతని కనుసన్నల్లోనే కొనసాగుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. రెండు నెలల క్రితం దోసపహాడ్ గ్రామ పరిధిలోని జంగాలగూడెంలో ఓ దేశ గురువు అదే సామాజిక వర్గానికి చెందిన మహిళను వేదింపులకు గురి చేయగా ఆమె పెన్‌పహాడ్ పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు చేసిన సదరు మహిళనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముందు దుర్భాషలాడడంతో మనస్థాపానికి గురైన ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఈ విషయం బయటికి పొక్కకుండా కొంత మంది పోలీస్ ఉన్నతాధికారుల అండ, అధికార, ప్రతిపక్ష నాయకుల సహకారంతో ఈ ఎస్ఐ గోపికృష్ణ బయటపడ్డాడు. ఇది ఇలా ఉంటే ధర్మాపురం గ్రామంలో ఓ భూ వివాదంలో బిఆర్ఎస్ నాయకులు చెప్పినట్లు వ్యవహరించి భూమి కొనుగోలు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వివాదంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎస్ఐ గోపికృష్ణ బాల్యం మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామం కావడం అతని బాల్యం ఎక్కువ రోజులు అక్కడే కొనసాగడంతో మండల ప్రజలతో సంబందాలు ఉన్నాయి. ఇలా చెప్పుకుంటుపోతే గోపికృష్ణ లీలలు అనేకం.



# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

### ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి సమీపంలో ఉన్న దొంతినేని సంపతమ్మ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జగిరిన దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే బాలునాయక్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తానని, దేవరకొండ మండలంలోని రోడ్లు, విద్య,వైద్యం, వ్యవసాయం మెరుగుపరచడమే తన ప్రాథమిక లక్ష్యం అని ఎంఎల్‌ఏ పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకతీతంగా పనిచేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపిపి జాన్‌యాదవ్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్, మాజీ మహిళా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు ధనలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, దేవేందర్, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, విద్యావతి, రాంసింగ్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# జీవక్రియలను నిర్వీర్యం చేసే మహమ్మారి ...మధుమేహ వ్యాధి

### రోజురోజుకు పెరుగుతున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు..

### ప్రతి ముగ్గురిలో ఒకరికి డయాబెటీస్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : మధుమేహం దీనిని ఆంగ్ల పరిభాషలో డయాబెటీస్ అంటారు. మనిషిని పైకి ప్రాణంతోనే బ్రతికిస్తూ, లోన తిన్నగా వివిధ జీవక్రియలను నిర్వీర్యం చేసే మహమ్మారి మధుమేహ వ్యాధి, రసాయన ఎరువులతో పండించిన పంటలను భుజించడం, దీనికి తోడు ఉరుకుల పరుగుల జీవితం మానసిక ఒత్తిడి వలన చిత్ర విచిత్ర రోగాలు మానవునికి సంభవిస్తున్నాయి. కొందరికి డయాబెటిస్ ఉందన్న విషయం కొన్నేళ్ళకు కాని తెలియదు. పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యం కారణం ద్వారా రోగాలు పెరిగిపోతున్నాయనీ వైద్యులు పేర్కొంటున్నారు. ప్రస్తుత జనరేషన్లో పుట్టుకతోనే మధుమేహ వ్యాధితో కొడుతున్నారు. అదేవిధంగా 25 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఐదుగురిలో ఒకరు ఏదో ఒక రకమైన డయాబెటిస్తో భాదపడు తున్నారని ఓ వైద్య సర్వే తెలిపింది. జీవన శైలిలో మార్పుచేసుకొని, ఆహార నియమాలు పాటించడమే షుగర్ వ్యాధి గ్రస్తులకు అసలైన మందు అని అదే మొదటి ప్రాథమిక చికిత్స అని షుగర్ వ్యాధి నిపుణులు చెబుతున్నారు. టైపు 1 ఇన్సులిన్ డిపెండెంట్ డయేబెటిస్ దీనినే జువైనల్ డయాబెటిస్ అని కూడ అంటారు. ఇది పెద్దలతో పాటు పిల్లలకు కూడ కనిపిస్తుంది. ఎక్కువ శాతం మంది 20 సంవత్సరాలలోపు పిల్లలు ఈ వ్యాధి భారిన పడే అవకాశం ఉన్నది.శరీరంలోనీ క్లోమ గ్రంధిలో బీటాసెల్స్ నుంచి ఉత్పత్తి అయ్యే ఇన్సులిన్ పూర్తిగా ఆగిపోవడం వల్ల ఈ వ్యాధి వస్తుందనీ వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధి వల్ల కూడా వ్యాధి వచ్చే ఆవకాశం ఉంది. టైపు2 నాన్ ఇన్సులిన్ డిపెండెంట్ డయాబెటిస్ ఇది మధ్య వయస్సులో కనిపిస్తుంది. ఈ రకం. డయాబెటిస్ ఎక్కువగా 30 సంవత్సరాలు దాటిన వారిలో వస్తుంది. దీనికి రెండు కారణాలు.ఈ రకం డయాబెటిస్ శరీరక శ్రమ తక్కువగా ఉండి, మానసిక ఒత్తిడి అధికంగా ఉన్న వారిలో, ఎక్కువగా రాత్రి వేళల్లో ఉద్యోగాలు చేసేవారు వ్యాధి త్వరగా వచ్చే అవకాశముంది. తల్లి దండ్రులలో ఎవరికైనా ఈ వ్యాధి ఉంటే వంశపారంపర్యంగా వారి సంతానానికి వచ్చే అవకాశం కూడా ఉందని పేర్కొంటున్నారు. స్థూల కాయం బారిన పడ్డ వారు కూడా త్వరగా ఈ వ్యాధికి లోనయ్యే ప్రమాదం ఉంది. ఇది గర్భిణుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. పుట్టబోయే శిశు వు కూడ ఢయా బెటిస్ తో పుడుతాడు. సరైన చికిత్సతో ప్రాథమిక దశలోనే తగ్గించవచ్చునీ నిర్లక్ష్యం వహిస్తే జీవితాం తం వ్యాధితో బాధ పడవల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాధి లక్షణాలు నిర్ధారణ అయినప్పటి నుంచే గర్భిణీలు ఆహార నియమాలు పాటిస్తే ప్రాథమిక దశలోనే తగ్గుముఖం పడుతుందంటున్నారు జిల్లా వ్యాప్తంగా 5లక్షల మంది వివిధ రకాల షుగర్ వ్యాధులతో భాదపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 25సంవత్సరాల నుంచి 40. సంవత్సరాల వయస్సు పై బడిన వారిలో 1520 శాతం మంది మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారు.దేశ వ్యాప్తంగా ఈ వ్యాధి గ్రస్తులు ఎక్కువ సంఖ్యలో షుగర్ వ్యాధితో భాదపడుతున్నట్లు వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.



## సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్‌కు ఎన్టీఆర్ స్మారక అవార్డు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన ప్రముఖ ఎక్స్‌రే సాంస్కృతిక సంస్థ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అందజేసే ఎన్టీఆర్ స్మారక అవార్డుకు జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ ఎన్నికయ్యారు. మనం వికాస వేదికను స్థాపించి గత మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను గణేష్ నిర్వహిస్తున్నారు. ఈ అవార్డును శనివారం విజయవాడ సిద్దార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ప్రముఖ నటులు, నట కిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందుకోనున్నారు. పెద్దిరెడ్డి గణేష్‌కు అవార్డు రావడంతో పట్ల పట్టణ పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/గుండాల;** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ శుక్రవారం గుండాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సురేష్, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, శ్రీకాంత్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి వివాకర్‌రెడ్డి, సినియర్ నాయకులు అవినాష్‌రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాబొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని ఇందుర్తి గ్రామంలో శుక్రవారం జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపీటీసీ ఊరి పక్క సరిత నాగేష్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు యూసుఫ్ అలీ, ఏరుకొండ అబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్ గౌడ్, అయితేగోని యాదగిరి గౌడ్, లప్పంగి బిక్షం, అయితగోని గణేష్, దొడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** అడ్డగూడూరు మండల నూతన ఎస్ఐగా వెంకట్ రెడ్డి శుక్రవారం బాధ్యతను స్వీకరించారు. గతంలో ఉన్న ఎస్ఐ నాగరాజు బదిలీపై వెళ్లగా పలువురు నాయకులు, నేతలు నూతన ఎస్ఐకి స్వాగతం పలికారు. గత ఎస్ఐకి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడుతాను మండల ప్రజలకు అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల రక్షణ కవచం పిఆర్‌టియు




**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఉపాధ్యాయులకు రక్షణ కవచం పిఆర్‌టియు సంఘమని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఇటీవల మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు రూ. 1లక్ష చొప్పున సంఘం సంక్షేమ నిధి నుండి చెక్కు రూపంలో అందజేశారు. చివ్వెంల మండలంలోని దురాజ్‌పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రామారావు, సూర్యాపేట పట్టణంలోని ఎంఎంఎం హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జి అశోక్ కుమార్‌లు ఇటీవల మరణించారు. వీరి కుటుంబ సభ్యులకు లక్ష చెక్కులను అందజేసి మాట్లాడారు. రాబోయే కాలంలో ప్రస్తుత ప్రభుత్వం మ్యానిఫెస్టులో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేలా కృషి చేస్తానన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన కారుణ్య నియమకం ఉద్యోగి మరణించిన నెలలోపే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం వచ్చేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి, సూర్యాపేట మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వల్లెం శంకర్ ప్రసాద్, పటేల్ శ్రీమాన్ రెడ్డి, మారగాని వెంకటేశ్వర్లు, పాతులోతు ధారాసింగ్ నాయక్, వివి నాయక్, వల్లెం శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తం



**ప్రజాపక్షం/నూతనకల్:** ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి సిఐ నర్సింహారావు అన్నారు. శుక్రవారం ఉద్యోగం ఇప్పిస్తానని ఆన్ లైన్ ద్వారా రూ. 4లక్షల 30వేలు కాజేసిన మోసం చేసిన వ్యక్తిని పట్టుకొని సైబర్ క్రైం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన దాసరి మహేష్ అనే యువకుడికి ఫేస్ బుక్ ద్వారా పరిచయమైన ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన వర ప్రసాద్ ఓల్వో బస్సు డ్రైవింగ్ నేర్పించి ఉద్యోగం ఇప్పిస్తానని బాధితుడు మహేష్ నుండి ఫోన్ పే ద్వారా నగదును తీసుకున్నాడు. తన డ్రైవింగ్ నేర్పించాలని మహేష్ కోరుతున్న ప్పటికి మాయమాటలు చెప్పి తప్పించుకుంటు తిరుగుతున్నాడు. దీంతో బాధితుడు మరికొంత డబ్బును ఇస్తానని సూర్యాపేటకు రావాలని చెప్పడంతో నూతనకల్ పోలీసులు కొత్త బస్టాండ్ సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## రోజు కూలీ రూ. 600 ఇవ్వాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** రోజు కూలీ రూ.600 చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా పరిపాలన అధికారి జగన్‌కి వినతి పత్రం అందజేశారు. దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో రూ.2.50 లక్షల కోట్లు కేటాయించవలసి ఉంటే రూ.86 వేల కోట్లు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు. నిధులు తగ్గించడం, పని దినాలు తగ్గించడం, జాబ్ కార్డులు ఇవ్వకపోవడం, కూలీ రేటు పెంచకపోవడం, చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం మోడీ ప్రభుత్వం నిత్యము కొనసాగిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజు శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4న జిఎంపిఎస్ మండల సదస్సు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** జూన్ 4వ తేదీన భువనగిరిలో నిర్వహించే గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం 4 మండల సదస్సు జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, అనాజిపురం, నమాతుపల్లి గ్రామాలలో మండల సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం 1995 సంవత్సరంలో ఏర్పాటు అయింది అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని గొర్రెల కాపరులను ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. జిఎంపిఎస్ పోరాటాల ఫలితంగానే జీవాలకు ఉచితంగా మందుల పంపిణీ, తుమ్మ మంద, ప్రభుత్వ భూములలో మేత మేపుకోవడానికి జీవో నెంబర్ 1016, 559 జీవోలను తీసుకువచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల స్వామి యాదవ్, జక్కుల సత్తయ్య యాదవ్, కదిరె జంగయ్య యాదవ్, కడారి కృష్ణ, గొర్ల వెంకటేష్, తెల్పూరి మల్లేష్ యాదవ్, కంబాలపల్లి ఆంజనేయులు, భీమగాని నరేష్, ఎల్లంల వెంకటేష్, శ్రీరామ్ శ్రీశైలం పాల్గొన్నారు.



## ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మిర్యాలగూడకు చెందిన జేఏసీ నాయకులు శుక్రవారం ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ త్వరలో ఆర్టీసీ ఉద్యోగులను పిలిచిపించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కోచైర్మన్ కె.హనుమంతు, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి, కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, పాల్, కమలాకర్‌గౌడ్, యాదయ్య, ఏఆర్.రెడ్డి, రాములు, మాజీద్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణ లేక అస్తవ్యస్తంగా గ్రామ పంచాయతీలు

**ప్రజాపక్షం/గుండాల;** గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల పాలన ముగిసి నెలల గడుస్తున్నా నేటికి ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామ పంచాయితీలలో నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పాలన ముగిసిన వెంటనే ప్రతి పంచాయితీకి స్పెషల్ అధికారులను నియమించిన నేపథ్యంలో పంచాయతీలలో నిధులు లేక ఎలాంటి పనులు ముందుకు సాగకపోవడంతో పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారింది. గ్రామాలలో పారిశుద్యం పనులు పడకేశాయి. వీధి దీపాల నిర్వహణ, మంచి నీటి సరఫరా వంటి ఇతర పనులు ముందుకు సాగకపోవడంతో గ్రామాలలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ముందస్తుగా చందూనాయక్ అరెస్టు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ మంత్రి వర్గంలో లంబాడా రాజకీయ నాయకులకు స్థానం కల్పించాలని లంబాడా హక్కుల పోరాట సమితి సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ భవన్ ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి బంజారా సంఘం నాయకులు వెళుతున్నారన్న సమాచారంతో శుక్రవారం తెల్లవారుజామున సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందునాయక్‌ను ముందస్తుగా అరెస్టు చేసి కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసిన తమ ఉద్యమం ఆగదని అన్నారు. సామాజిక న్యాయం ప్రకారం లంబాడాలకు మంత్రి వర్గంలో చోటు కల్పించి ప్రభుత్వం లంబాడాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులంతా ఏకమై తమ హక్కులను సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల పట్టణ కన్వీనర్లు మంచాల మధు, వడ్డేపల్లి యాదగిరి సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిఐటియు నాయకులు లక్ష్మయ్య, రజనీకాంత్, సత్తయ్య, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్, బాలయ్య, మధుసూదన్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో మాజీ సర్పంచ్ విద్యావతి వెంకట్‌రెడ్డి చేరిక

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డి దంపతులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విద్యావతి వెంకట్‌రెడ్డి దంపతులు ఎంఎల్‌ఏ బాలునాయక్‌ను శాలువాతో సన్మానించారు.

## రూ. 5 లక్షల ఎల్‌ఓసి అందజేత



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన చింత సహదేవులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గ్రామానికి చెందిన యువజన నాయకుడు బింగి మహేష్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మంజూరైన రూ. 5 లక్షల ఎల్‌ఓసిని అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సహదేవులును బింగి మహేష్ పరామర్శించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల కాపీని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింత శివశంకర్, సునీల్, విజయ్, సతీష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసి సభ్యులుగా నియామకం పట్ల హర్షం

ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను పిఎసి సభ్యులుగా నియమించడం పట్ల కాంగ్రెస్ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాధరాజు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.

## తాటి చెట్టు పై నుంచి కింద పడి వ్యక్తి మృతి

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన కొమ్మగోని వెంకటేష్ ప్రతి రోజూ లాగే తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాతు జారి కింద పడి మృతి చెందాడు. 108 అంబులెన్స్‌లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాపక్షం/చండూరు: రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి ఒకటవ తేదీన ప్రారంభించి గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం తన కూతురూ కోడి శృతి పుట్టిన రోజు సందర్భంగా గాంధీజీ విద్యా సంస్థల యందు 18వ నెల నిత్యవసర సరుకులను నిరుపేదలకు పంపిణీ చేశారు. అనంతరం కోడి శృతి పుట్టినరోజును నిరుపేదల సమక్షంలో జరుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా జూలూరు కృష్ణయ్య పద్మ దంపతులు గాంధీజీ ఫౌండేషన్ సభ్యులందరికి చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ .కోడి గిరిబాబు కోడి సోములు ,రావిరాల గణేష్ , రావిరాల రమేష్ , చెరుపల్లి వీరయ్య , చెరుపల్లి వెంకట్ , కోడి ప్రీతి , కోడి చందన ,గోపి ,బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు



ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ : ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందినప్పుడే ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లాగ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాగంటి అయోధ్య అన్నారు.శుక్రవారం పట్టణంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన గ్రంథపాలకులు సిహెచ్ ఎల్ ఎన్ రెడ్డి ఉద్యోగవిరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రంథాలయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆ వృత్తి ధర్మం పాటించినప్పుడే దానికి సార్థకత అని అన్నారు. సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ పదవీవిరమణ పొందిన ఎల్ ఎన్ రెడ్డి సేవలను కొనియాడారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు వేణు గోపాల చార్యులు,.నర్సింహారెడ్డి, అసిస్టెంట్ లైబ్రరీయన్ కట్ట నాగయ్య,నిర్మలదేవి,రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి

ప్రజాపక్షం/కోదాడ: మహిళ రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో మహిళలను చైతన్యంకు కృషి చేసినందుకు ఆమె పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సాధికారత కోసం తమ ఆర్గనైజేషన్ కృషి చేస్తుందని, అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా మహిళలు రాణించాలన్నారు. విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. అనంతరం పట్టణ సిఐ రజితారెడ్డిని, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ప్రగతి మహిళ మండలి అధ్యక్షురాలు నూనె సులోచన, విశ్రాంత ఉద్యోగి యాతాకుల సుందరబయమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు పందు పద్మ, ఇన్‌చార్జీ నోసినా, లావణ్య, శైలజ పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రజాపక్షం/వేములపల్లి: రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని విత్తనాల విక్రయ కేంద్రాలను వ్యవసాయ అధికారి,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఎమ్మార్పీ ధరలకే పురుగుమందులు విత్తనాలు ఎరువులు అమ్మాలని ఆదేశించారు, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన రైతులను మోసం చేయాలని చూసినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రైతులు కొనుగోలు కేంద్రాల నుంచి రసీదును కచ్చితంగా తీసుకోవాలని విత్తన ప్యాకెట్ల తో పాటు రసీదులను సీజన్ అయిపోయేంతవరకు భద్రపరుచుకోవాలని సూచించారు.

## ఘనంగా ప్రతిష్ఠ విగ్రహాల ఊరేగింపు

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: పట్టణంలో పునర్నిర్మాణానికై చేపట్టిన నార్కట్‌పల్లి గ్రామదేవతలు శ్రీముత్యాలమ్మ, శ్రీమారెమ్మ, శ్రీకోట మైసమ్మ, శ్రీ కట్ట మైసమ్మల ప్రతిష్ఠ విగ్రహాలను ఊరేగింపు గా వాడవాడల తిప్పినారు. ఈ సమయంలో గ్రామస్తులు ఇంటికొక బిందెడు నీళ్ళతో జలాభిషేకం చేస్తూ హారతులను పట్టారు. అనంతరం శుక్రవారం తెల్లవారుజామునుండే గణపతి పూజ, స్థాపిత మంటప దేవతాపూజలు, ధాన్యాధివాసము, హోమములు, మూలమంత్ర హోమములు, జపములు, సర్వదేవతాహోమములు నిర్వహించి ప్రతి ఇంటి నుండి తీసుకొచ్చిన సేరుంబావు బియ్యంతో విగ్రహాలపై సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేదమూర్తులగు దైవజ్ఞులు శతాధిక ప్రతిష్ఠాచార్యులు సిద్ధాంత కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశ్వీరదించిన సిపిఐ నేతలు

ప్రజాపక్షం/చండూరు: సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు మేనల్లుడు వివాహం శుక్రవారం మండల పరిధిలో గల బంగారిగడ్డ లోని ఎస్‌ఆర్‌బి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లరాజు రామలింగయ్య ,సిపిఐ మండల కార్యదర్శి నల్లరాజు సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులు సునిత శేఖర్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య , సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు , కర్నాటి వెంకటేశం ,బరిగెల వెంకటేష్ ,దోటి వెంకన్న, సిహెచ్ ఊషయ్య , గీత సనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్య , మాజీ సర్పంచ్‌లు బోయపల్లి బిక్షమయ్య, పాలకూరి సత్తయ్య , శివర్ల లింగస్వామి , జక్కలి పరమేష్ , కొండ్రెడ్డి రమేష్ , మండడి వెంకట్‌రెడ్డి , యాదయ్య , వెంకన్న పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో చిగుళ్ల వెంకన్న ఎద్దు విద్యుత్ షాక్ తో శుక్రవారం మృతి చెందింది. రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు వారిగా మేతకు ఎద్దును మేపుతుండగా సాయంత్రం వర్షం రావడంతో ట్రాన్స్ఫార్మర్ దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్ పూర్వం నుండి కిందికి ఉందని విద్యుత్ అధికారులు పైకి లేపలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్ ను గుర్తించాలి కరెంటు స్థంభాలు లేకుండా గుంజలు నాటి, నేలపైన పరిచిన కరెంటు తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని, రైతు వెంకన్న ఎద్దు సుమారు లక్షా ముప్పై వేలు ఉంటుందని ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కార్మికులకు అండ సిఐటియు జెండా

ప్రజాపక్షం/వలిగొండ : సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండ సిఐటియు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ముందు జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970 ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డ నాటి నుండి నిరంతరం కార్మికులకు కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడడం జరుగుతుందని అన్నారు. అనంతరం కార్మికులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజాదా రపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ మండల నాయకులు కొండ నరసింహా, ఉక్కుర్తి రాములు, ఎదవల్లి ఎల్లమయ్య, అమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గాడి పెల్లి నరసింహా, వీరస్వామి, ఎల్లయ్య, తాళ్ల సత్తయ్య పాల్గొన్నారు.



# బిసిల రాష్ట్ర స్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో తరలి రావాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వచ్చే నెల 1న హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కళింగ భవన్‌లో బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ శుక్రవారం తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు, దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణన, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి బీసీ సంక్షేమ సంఘంతో పాటు అనుబంధ సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని టీడీపీ నాయకుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి చంద్రబాబునాయుడుపై పదేపదే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు వల్లనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మరోసారి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం

**ప్రజాపక్షం/భువనగిరి :** భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాడూరి బాలశంకర్ ఆధ్వర్యంలో రైతులకు వివిధ పంటలకు మద్దతు ధర ప్రకటించినందుకు (వరి, గోధుమ, కందులు, సజ్జలు, రాగులు, జొన్నలు, మొక్కజొన్నలు, పెసలు, శనగలు, వేరుశెనగలు, పొద్దుతిరుగుడు, సోయాబీన్, పత్తి, మల్లండి, నగర్ సీడ్ ) జరిగింది. మొదలగు వాటికి మద్దతు ధర పెంచడం జరిగిందని, దీనికిగాను భువనగిరిలో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో రైతుల సంక్షేమం కోసం యూరియా, డిఏపి సబ్సిడీ ద్వారా రైతులకు అందజేస్తూనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం, పట్నం కపిల్, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వర రావు, పోకల ఎట్టయ్య, ఏనుగు సతీష్ రెడ్డి, బెల్లంకొండ ఉపేందర్, రైతులు తాడూరి కృష్ణయ్య, పోతంశెట్టి రమేష్, పాదం రమేష్ పాల్గొన్నారు.

# ఖాతాదారులకు అందుబాటులో సహకార సేవలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఖాతాదారులకు అందుబాటులో సహకార బ్యాం కు సేవలు అందించాలని మాజీ ఎంపీ పీ ఎరుకల సుధాకర్ గౌడ్ అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో యా దాద్రి కోఆపరేటివ్ సహకార బ్యాంక్ మూడవ బ్రాంచిని గోలి ప్రణీత పింగల్‌రెడ్డితో కలిసి సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకు సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మునుముందు ప్రగతిపథంలో బ్యాంకు పయనించాలని కోరారు. బ్యాంకు చైర్మన్ పోల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి క్యాష్ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, విశ్రాంతి ఉద్యోగులు చంగెల శ్రీరామారావు, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, బ్యాంకు కార్య



నిర్వాహణ అధికారి గొస్కొండ రాంబాబు, వైస్ చైర్మన్ పోతం శెట్టి రవీందర్, డైరెక్టర్లు రేకల అంజయ్య, గొల్లకొండ స్వప్న, దూసరి చంద్రశేఖర్, గోల్కొండ సంజీవరావు, కరిపే నర్సింగరావు బచ్చు శ్రీనివాస్ గుప్తా, దొంతి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులను విజయవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్

**ప్రజాపక్షం/గద్వాలః** జూన్ 3 నుండి 20 వరకు జరిగే భూభారతి సమస్యలను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహాశీల్దార్లు డి.టి.లు ఆర్ .ఐ లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా రిజిస్రేషన్ ముటేషన్, నిషేధిత భూములు, సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికీ చట్టాలు, నిబంధనలు, షెడ్యూల్ విషయాలలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు. జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొరి రోజుకో ఒక గ్రామాన్ని సందర్శించి, ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామంలోనే ఉండి ప్రజల భూ సంబంధిత సమస్యలు, ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్డ్ భూములు ఉన్నచో, వాటిని గుర్తించి తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటని సి.సి.ఎల్.ఏ.కు పంపిస్తామని తెలిపారు. జూన్ 20వరకు దరఖాస్తులు స్వీకరించి, ఆగష్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించబడాలని సూచించారు. గ్రామంలో సదస్సు జరగబోయే తేదీని ఒక రోజు ముందు ప్రజలకు తెలియజేయాలని, దరఖాస్తు పత్రాలు కూడా ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి రోజు సదస్సు పూర్తయ్యాక వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజు సదస్సు పూర్తయిన అనంతరం బృందాలు జరిపిన వివరాలు, స్పందానలపై పూర్తి నివేదిక జిల్లా కేంద్రానికి అందించాల్సిన ఉంటుందని తెలిపారు. భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి నారాయణ, ఆర్డిఓ శ్రీనివాసరావు, తాసిల్దార్లు, డిటిలు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సులు ఎక్కడ...?

**ప్రజాపక్షం/ఉండవెల్లిః** ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పంట మార్పు విత్తనాల పైన మార్కెట్ పైన తదితర అంశాలపై మార్కెటింగ్ శాఖ ఆర్టికల్చర్ వెటర్నరీ అంశాలపై మార్కెటింగ్ శాఖ ఆర్టికల్చర్ వెటర్నరీ అగ్రికల్చర్ అధికారులతో గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ సాగుపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్న తాధికారులు ప్రభుత్వం పైన ఉన్నది 2025 సంవత్సరంలో సాగుకు సిద్ధమవుతున్న రైతులు ఖరీఫ్ ప్రారంభం కానున్నది నేటికి రైతులకు ఇటువంటి అవగాహన సదస్సులు కల్పించకుండా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. పుట్ట గొడుగు లాగా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్ దుకాణాలు ఎక్కడబడితే అక్కడ నిర్వహిస్తున్నారు. పరివేక్షణ చేయాల్సిన అధికారులు తెలిపి కూడా తెలియనట్లుగా వివరిస్తూ తనిఖీలు తూతూ మంత్రంగా చేపట్టి అనుమతి లేని దుకాణాల్లో కూడా కొనసాగుతున్న. రైతులు చాలామంది మోసగిపోతున్నారు. పత్తి విత్తనాలు గతంలో నాణ్యతంగా లేక పోవడం వలన పంట దిగుబడి రాక రైతులు నష్టాల పాలయ్యారు. శాస్త్రవేత్తలు కూడా పరిశీలన చేపట్టి విత్తనా ప్రాబ్లమ్ సమస్యగా ఉంది. ప్రకృతి వైరీత్యం కొంత అని తేల్చి చెప్పారు. రైతులు మాత్రం పూర్తిస్థాయిలో నష్టపోయి అప్పుల పాలై కుటుంబాలు దీని స్థితికి చేరాయి. అల్లంపూర్ నియోజకవర్గంలోను ఖరీఫ్ లో ప్రధాన పంటగా పత్తిని సాగు చేస్తారు. సంవత్సరంలో 202526 సంవత్సరంలో రైతులు మొక్కజొన్న మిర్చి పైన సాగు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరము రైతులు మోస పోతున్నారు. విత్తనాలు కొనుగోలు ఎరువులు అమ్మకాలు మార్కెటింగ్ తదితర విషయాల్లోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటూ సకాలంలో వాతావరణం అనుకూలింగా నష్టాల పాలవు తున్నారు. పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన లేకపోవడంతో ఎవరు చెప్పుకోవాలో తెలియక అప్పుల పాలై ఆత్మహత్యలు కొనసాగుతున్నట్లు రైతులు పేర్కొన్నారు.





# మున్సిపాలిటీకి 12 మినీ ట్రక్కులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగైన పద్ధతిలో సేవలందించేందుకుగాను సుమారు 12 మినీ ట్రక్కులు మిర్యాలగూడ మున్సిపాలిటికి వచ్చాయి. గత జనవరి 2024 మున్సిపల్ పాలకవర్గం ఆఖరి సమావేశంలో మినీ ట్రక్కుల కొనుగోలుకు తీర్మాణించారు. ఆన్‌లైన్ టెండర్ల ద్వారా సుమారు కోటిన్నర రూపాయలకు కొనుగోలు చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం సుమారు 45వరకు ఉన్నాయి. ట్రక్కుల కొనుగోలుతో చెత్తావార్డుల్లో తిరిగి డంపింగ్ యార్డుకు చేరవేసే పనులు మెరుగుపడనున్నాయి. మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న వంద రోజుల కార్యక్రమం నాడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు


## తల్లి కూతురు దుర్మరణం



**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ తెల్లవారుజా మున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది కోదండాపురం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కను ఆడి ఉన్న లారీని కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తల్లి కూతురు దుర్మరణం చెందారు. పోలీసులు తెలపిన వివరాల ప్రకారం హైదరాబాద్కు చెందిన వెంకటబాజ్జీ భార్య శ్రావణి, కూతుర్లు సాయి చైత్ర, లక్ష్మి శాస్త్రతో కలిసి కారులో కర్నూల్ నుండి హైదరాబాద్కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భార్య శ్రావణి, కూతురు సాయిచైత్ర అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వెంకట్ బాల్జి, పెద్ద కూతురు లక్ష్మి కి తీవ్రగాయాలు కావడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదా రిపై లారీ నిల్చోని ఉండడంతోనే స్థానికులు తెలిపారు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడంతో ఈ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# చిన్నారులు, విద్యార్థులు క్రీడలలో రాణించాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** చిన్నారులు, విద్యార్థులు క్రీడలలో రాణించాలని యంగ్ అండ్ డైనమిక్ లీడర్, సామాజిక వేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర క్రీడా యువజన క్రీడల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం, ఖోఖో వేసవి క్రీడా ఉచిత శిక్షణ 30వ రోజు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ క్యాంపులో పాల్గొన్న 120 మంది క్రీడాకారులకు క్రీడ సామాగ్రి క్యారం చెస్ వాలీబాల్ రింగ్ బాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి అయినా ముందుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే టీం సభ్యుడు అయిన బాత్కా అశోక్, అరవింద్, రఫిక్, నవీన్, ఇంద్రయ్య, వెంకటేష్, బాలకృష్ణ, క్యాంపు నిర్వహణ అధికారి (కోచ్) పిట్టల అంజయ్య, శ్రీశైలం నవీన్ సాయినాథ్, వర్షిత, గణేష్, నవీన్ పాల్గొన్నారు.



# జోరుగా నకిలీ పత్తి విత్తనాలు..!

- ఆంధ్రాలో తయారీ..తెలంగాణలో అమ్మకాలు
- తొమ్మిది మంది అరెస్ట్
రూ.14 లక్షల విలువ చేసే 560 కేజీల విత్తనాలు సీజ్
- సిపి సునీల్‌దత్ వివరాలు వెల్లడి







**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లో నకిలీ పత్తివిత్తనాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రుగూడెం గ్రామం క్రేందంగా తయారవుతున్న ఈ నకిలీ పత్తి విత్తనాలను సరిహద్దు ప్రాంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెంట్లను నియమించి విక్రయాలు సాగిస్తున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం సంయుక్తంగా తయారీ కేంద్రంతో పాటు ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలోని పలు దుకాణాలపై దాడులు చేసి 14 లక్షల విలువ చేసే 560 కేజీల విత్తనాలు సీజ్ చేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి పోలీసు కమిషనర్ సునిల్‌దత్ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొంత మంది దళారులు ముఠాగా ఏర్పాడి తక్కువ ధరకు అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలు ఇస్తామని మోసపూరిత మాటలతో రైతులను నమ్మించి నకిలీ విత్తనాలను అంటగట్టి వారిని దోచుకుంటున్నారన్నారు. అటువంటి వారిని నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో నికిలీ విత్తనాలను కట్టడి చేసేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచామన్నారు. ఈక్రమంలో నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టు రటైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రుగూడెంతో పాటు గుంటూరు జిల్లా తెనాలి, బపాట్ల నుంచి స్థానిక వ్యాపారులు కొందరు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి ఏన్కూరుతో పాటు పరిసర గ్రామాల్లో అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. ఏన్కూరు గ్రామానికి చెందిన గాజుల నరసింహారావు వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా రైతులకు పత్తివిత్తనాలు అమ్ముతున్నాడని తమకు సమాచారం రావడంలో దాడులు చేసి పట్టుకున్నామన్నారు. అతని నుంచి 450 గ్రాముల అడ్వాన్స్ 555 పేరుతో ఉన్న నకిలీ పత్తి విత్తనాలు పట్టుకుని సిజ్ చేశామన్నారు. ఆంధ్రా నుంచి 400 రూపాయలకు విత్తనాలను కొనుగోలు చేసి ఇక్కడి రైతులకు 1200 రూపాయలకు విక్రయిస్తున్నాడని తమ విచారణలో తెలిందన్నారు. కల్లూరు ఎస్సై హరిత నేతృత్వలో కొందరు సిబ్బందిని బృందంగా ఏర్పాటు చేసి విచారించగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం సమీపంలోని చంద్రుగూడెం గ్రామంలో శాలివాహనా అనే వ్యక్తి తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలు తయారుచేస్తున్నట్లు గుర్తించామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అడ్వాన్స్ 555 పేరుతో ఉన్న పత్తి విత్తనాలను తీసుకువచ్చి వీటిని రైజోబెల్ మిశ్రమాన్ని కలిపి ఆరబెట్టి అనంతరం వాటిని ప్రత్యేక కవర్లలో సిల్ చేసి గాజుల నరసింహారావుతో పాటు మరికొందరు ఏజెంట్లతో రైతులకు విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తెలిందన్నారు. అతని ఇంటి వద్ద నిల్వ ఉంచిన ఒక క్వింటా రైజోబెల్ మిశ్రమం కలిపిన పత్తి విత్తనాలతో పాటు అరుణోదయ లేబుల్‌తో ఉన్న 450 గ్రాముల బరువు ఉన్న 272 ప్యాకెట్లు, సిల్ చేసేందుకు వినియోగించే రెండు మిషన్లు, వెయింగ్ మిషన్, అరుణోదయ పేరుతో ఉన్న కవర్లు, రెండు లీటర్ల రైజోబెల్ మిశ్రమం స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

**రేపల్లె వాడలో ..**

అదేవిధంగా రేపల్లె వాడ గ్రామ శివారులోని వెనిగండ్ల శ్రీహరిరావు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో తనిఖీలు నిర్వహించగా కేజి బరువువున్న 210 ప్యాకట్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీధర్‌రావు అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడు, ఏన్కూర్‌కు చెందిన ఇమ్మినేని కిషోర్ అనే వ్యక్తి ఇంటి వద్ద నిల్వ ఉంచిన సుమారు 120 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, తయారీకి ఉపమోగించే రైజోబెల్ కెమికల్, వెయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు సిపి వివరించారు. గత కొంత కాలంగా వెనిగండ్ల శ్రీహరిరావు బాపట్ల జిల్లాలో ఉన్న తన బంధువు లక్ష్మినారాయణ నుంచి 800 రూపాయలకు నకిలీ విత్తనాలు తెచ్చి ఏన్కూర్‌లో రైతులకు 2600 విక్రయిస్తూ లాబ్ధి పొదుతున్నట్లు తమ విచారణలో తెలిందన్నారు. అదేవిధంగా ఏన్కూరులో స్థానిక ఎస్సై నేతృత్వంలో జరిగిన సోదాలలో పోలేటి కోటేశ్వరరావు అనే వ్యక్తి ఇంటి వద్ద నిల్వ ఉంచిన 20 ప్యాకెట్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి గురించి ఆరా తీయగా ఆధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి నుంచి తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు అంగీకరించాడని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో ఏన్కూర్, హిమాంనగర్‌లకు చెందిన వెనిగండ్ల శ్రీహరిరావు, ఉమ్మినేని నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా ఇంకోల్లూ మండలం భీమవరం గ్రామానికి చెందిన అన్నెం లక్ష్మినారాయణ, హిమాంనగర్, రేపల్లెవాడలకు చెందిన గుగులోతు గోపి, వరదబోయిన రమేష్, తాంబళ్ల నవీన్‌లు ఉన్నారు. ఈ సమావేశంలో సిపి వెంట కల్లూరు ఏసిపి రఘు, సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం, ఎస్సైలు రఫీ, హరిత ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు



**ప్రజాపక్షం/వైరా:** నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు అన్నారు. వైరాలో శుక్రవారం మండల ముఖ్య నాయకుల సమావేశం రేమల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ వ్యవసాయం పనులు ఈ సంవత్సరం తొలకరి వర్షాలు రుతుపవనాలు ముందుగా వస్తున్న నేపద్యంలో రైతులు వ్యవసాయ సీజన్‌ను ముందుగా ప్రారంభించి ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేయుటకు సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు. నకిలీ విత్తనాల విక్రయదారులు అక్రమార్కులు అదునుగా తీసుకొని వివిధ రకాల కొత్త కంపెనీల పేర్లతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో ఆశతో ఎక్కువ దిగుబడి వస్తాయని చెప్పి మోసగాళ్లు చెప్పే మాటలు విని నకిలీ విత్తనాలు కొని తీవ్రంగా ప్రతి సంవత్సరం నష్టపోతున్నారని అన్నారు. ముందస్తుగా నకిలీ విత్తనాల పేర్ల తోటి మార్కెట్‌లో బహిరంగ నకిలీ విత్తనాలు అమ్ముతున్న విక్రయదారులను అరికట్టడంలో సంబంధిత శాఖ అదికారులు విఫలమయ్యారని అన్నారు. నకిలీ విత్తనాల అమ్మకందారులపై గతంలో అరకొర కేసులు పెట్టి చేతులు దులిపేసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నకిలీ విత్తనాల విక్రయదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు మాత్రం నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ విస్తృతంగా మార్కెట్‌లో దొరికేటటువంటి నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని యర్రా బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, రైతు సంఘం నాయకులు లక్ష్మినారాయణ, గారపాటి అశోక్, ఆదూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో రోడ్ల పక్కన చెత్త తొలగింపు









**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో రాజన్న కాలనీలో పారిశుద్ధ్యంపై పట్టింపు ఏది, ఎక్కడ అనే శీర్షికను ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ కథనానికి స్పందించిన అధికారులు రాజన్న కాలనీలో రోడ్ల ప్రక్కన ఉన్న పిచ్చి మొక్క తొలగించడంతో పాటు త్రాగునీటి పంపు వద్ద కూడా చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. గత కొంతకాలంగా ఈ కాలనీలో పారిశుద్ధ్య సమస్యల పేరుకుపోయిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రస్తుతం సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనులు ప్రారంభించడం జరిగింది. పంచాయతీ కార్యాలయం చుట్టూ పెరిగిన పెద్ద చెట్లను కూడా చెట్ల మొక్కలను కూడా తొలగించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలను కూడా పూర్తిగా పరిష్కరించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండలంలోని రాయగూడెం గ్రామంలో శుక్రవారం నాభి శిల బొడ్రాయి పున ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బలిహరణ కార్యక్రమంలో యువకులు ఉత్సవాహంగా పాల్గొన్నారు. బొడ్రాయి ఊరేగింపు లో గ్రామంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆటా, పాటలతో సందడితో వేదమంత్రోచరణ నడుమ ఊరేగింపు నిర్వహించారు. బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, తీగ రమణయ్య, వెన్నబోయిన శ్రీను, దేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య, తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డా. మట్టా దంపతులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణ పరిధిలోని కొమ్మేపల్లి కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జెండాను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి, డా.దయానంద్ దంపతులు ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శమన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై ఎగరాలని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజలు పార్టీ అని, పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర మంత్రి భట్టి, తుమ్మల, పొంగులేటిల ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కొమ్మేపల్లి కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకోవటంతో పాటు, కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించారు. తక్షణమే సింగరేణి పిఓతో మాట్లాడి సమస్యలు పరిష్కారంలో భాగంగా పునరావాసంలో పొందుపరిచిన కనీస సౌకర్యాలైన త్రాగు నీరు, డ్రైనేజి సమస్య తదితర పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, పింగుల సామ్యూల్ పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు కుదించితే సహించేదిలేదు..

**-60 అడుగుల వెడల్పుతో రోడ్డుకు ఇరువైపులా బౌండరీలు వేయాలి**
**-అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి**
**-భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలి**
**-అఖిలపక్ష రాజకీయ పార్టీల డిమాండ్**
**-26 అడుగుల రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేత**







**ప్రజాపక్షం/వైరా:** వైరా రింగు రోడ్డు నుండి వైరా ప్రాజెక్ట్ కుడి కాల్వ వరకు 26 అడుగుల వెడల్పుతో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం నిలిపివేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి 80 సంవత్సరాల క్రితం వైరా ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగుతున్న అప్పటి నుండి నేటి వరకు వైరా రిర్వాయర్ వెళుల రోడ్డు 100 అడుగులు వెడల్పు ఉంటుందని పూర్వీకులు చెబుతున్నారు. అట్టి రోడ్డుకు నిర్మాణ పనులు ప్రతిపాదించిన ఆనాటి పాలకవర్గం 100 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డును 60 అడుగుల వెడల్పుకు కుదించి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరై పనులు ప్రారంభించిన నేటి పాలకులు 60 అడుగులు వెడల్పు రోడ్డును 26 అడుగులకు కుదించి నిర్మాణ చేపట్టారు. ఈ రోడ్డుకు ఇరుపక్కలా 10 అడుగుల రోడ్డు బిటి వేయాలని, రోడ్డు మధ్యలో రెండు అడుగులు డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఎస్టిమేట్ కాఫీలు ఉన్నట్లు నిర్మాణం చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఈ నేపధ్యంలో గతంలో నిర్ణయించిన ప్రకారం అవరై అడుగుల రోడ్డు నిర్మాణం చేయాలని, 60 అడుగుల వెడల్పుతో బౌండరీ రాళ్ళు వేస్తూ రోడ్డు ఫార్మేషన్ చేయాలని, నిధులు మంజూరైన దానిని బట్టి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆద్వర్యంలో పనులు నిలిపివేయడం జరిగింది. తక్షణమే భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వైరా ప్రాజెక్ట్ ఆనకట్ట సంబంధించిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వైరా ప్రాజెక్ట్ పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని, రిజర్వాయర్ ప్రదేశాల్లో ప్రస్తుతం మార్నింగ్ వాకర్స్ రద్దీ కూడా బాగా ఎక్కువగా ఉందని, కావున వైరా రిజర్వాయర్ వెళ్లు రోడ్డును నాణ్యతగా ఉందని, కావున వైరా రిజర్వాయర్ వెళ్లు రోడ్డును నాణ్యతగా నిర్మాణం చేయాలని, సరైన పద్ధతిలో, సరైన కొలతలతో రోడ్డును నిర్మించాలని అఖిలపక్షం రాజకీయ పార్టీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి చలపతిరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఐ ఎం సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, టిడిపి నాయకులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# 6 నెలల గర్భిణికి 9 నెలల రిపోర్టులు

**-ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌లో తారుమారైన రిపోర్టులు**
**-పేర్లు చూడకుండానే మందులు రాసిన వైద్యురాలు**
**-కడుపు నొప్పితో మరోమారు పరీక్షలకు వచ్చిన గర్భిణి**
**-ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం**










**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లిలో ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలు కొందరు వైద్యులు గాల్లో కలుపుతుండగా, మరి కొందరు తప్పుడు రిపోర్టులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వివరాల్లోకెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన ఆరు నెలల గర్భిణీ పండూరి అనూష వైద్య పరీక్షల నిమిత్తం ఈ నెల 19న సత్తుపల్లి పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ కు వచ్చింది. పరీక్షించిన వైద్యురాలు, ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు రిఫర్ చేశారు. వైద్యురాలి సూచన మేరకు ఆల్ఫా స్కానింగ్ కు వెళ్లిన అనూషకు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు స్కానింగ్ నిర్వహించారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నా ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. 6 నెలల గర్భిణీకి స్కానింగ్ చేసిన సెంటర్ నిర్వాహకులు జ్యోతి అనే 9 నెలల గర్భిణీ రిపోర్టులను జత చేసి అందజేశారు. స్కానింగ్ రిపోర్టులతో వైద్యురాలు వద్దుకు వెళ్ళిన అనూషకు సదరు వైద్యురాలు రిపోర్టులు పరిశీలించి మందులు రాశారు. అక్కడనుండి ఇంటికి వెళ్లిన అనంతరం మందులు వాడుతున్న క్రమంలో సదరు గర్భిణీకి కడుపులో నొప్పి రావడం మొదలైందని, ఈ క్రమంలో వారం అనంతరం స్కానింగ్ సెంటర్ నుండి ఫోన్ చేసి తమ రిపోర్టు ఒకటి మీ వద్ద ఉండిపోయిందని తెచ్చి ఇవ్వాలని తెలిపారని, అదేమిటని పరిశీలించగా అనూష కు బదులు జ్యోతి అనే గర్భిణీ రిపోర్టు ఉండటంతో అవ్వాక్కై వెంటనే సదరు వైద్యురాలు వద్దకు వచ్చి ప్రశ్నించగా తనకేమీ తెలియదని తాను పేర్లు చూడలేదని మీరు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను అడగాలని చెప్పడంతో, అక్కడికి చేరుకున్న గర్భిణీ, గర్భిణీ భర్త, కుటుంబ సభ్యులు ఇదేమిటని ప్రశ్నించగా దురుసుగా సమాధానం చెప్పారని, ఇది చిన్న తప్పే కదా ఎందుకు ఇంతలా అరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారని బంధువులు వాపోయారు. తప్పుడు రిపోర్టు ఇవ్వడమే కాకుండా, తమపై వాగ్వివాదానికి దిగటం ఏమిటని తల్లి, బిడ్డకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. వాదన జరుగుతున్న సమయంలో సదరు వైద్యురాలు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు ఫోన్ చేసి మాట్లాడడం పలు అనుమానాలకు తావిచ్చింది. తక్షణమే బంధువులు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకురాగా, విషయం తెలుసుకున్న రిపోర్టర్లు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను ప్రశ్నించగా పొరపాటు జరిగిందని, అది తప్పు కాదని, రిపోర్టులు మిస్ ప్లేస్ అయ్యాయని, కావాలంటే మరల స్కానింగ్ చేసి రిపోర్టు ఇస్తామన్నారు. ఈ సమయంలో మరల స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు గర్భిణీ కుటుంబీకులకు మధ్య చిన్న వాగ్వివాదం జరిగింది. అనంతరం స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు మరలా స్కానింగ్ చేసి రిపోర్టును పంపించగా పరీక్షించిన వైద్యురాలు 15 రోజులకు సరిపడా మందులు ఇచ్చి పంపడమే కాకుండా, మరోసారి మా ఆసుపత్రికి రావద్దని చెప్పారని గర్భిణీ భర్త పండూరి కిరణ్ తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తీరుపై డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సీతారాములు వివరణ కోరగా రిపోర్టులు తనకు పంపితే ఎంక్వయిరీ చేస్తారని తెలిపారు. సత్తుపల్లిలో ఆసుపత్రి నిర్వహణ నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు పోతుండగా, రిపోర్టుల తారుమారుతో కూడా ప్రాణాలు పోయో పరిస్థితి వచ్చిందని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సత్తుపల్లిలోని ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** త్వరలో వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సూచించారు. శుక్రవారం అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండల రైతులకు 50శాతం సబ్సిడీతో జనుము, జీలుగు విత్తనాలు పంపిణీని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూసారం పెంచి వారి పెట్టుబడి ఖర్చులు తగ్గి లాభదాయకమైన వ్యవసాయానికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 50 సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లో తోడ్పాటు అందిస్తోందని, నాయకులు, అధికారులు కూడా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నాణ్యమైన వరి విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న అర్హులైన రైతులు సమీప సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు. నకిలీ విత్తనాలతో మోసపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. అధికారులు కూడా నకిలీ విత్తనాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాల్టీ పరిధిలోని పేరాయిగూడెం గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనాల పనులను పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేశారు. అదే గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన నార్లపాటి బాబు కుమారుడు నవీన్, సౌజన్య నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం నార్లపాటి రాంబాబు కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-బ్రిడ్జిపై నుంచి పడ్డ లారీ, కారు**
**-ప్రాణాలతో బయటపడ్డ ఓ కుటుంబం**









**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం స్టేజిపినపాక సమీపంలోని వైరా నది బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం నుంచి సత్తుపల్లి వైపు వెళుతున్న ఇనుప సువ్వల లారీ రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళుతున్న కొబ్బరి బోండాల వ్యాన్ ఢీకొట్టింది వ్యాన్ వెనుక వస్తున్న మరో కారును ఢీకొని బ్రిడ్జిపై నుంచి క్రిందపడిన సంఘటన చోటు చేసుకుంది. వివకాల్లోకి వెళితే కారును ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జిపై నుంచి లారీ కారు క్రింద పడిపోగా కొబ్బరికాయల వ్యాను పూర్తిగా ఈ ప్రమాదంలో రెబ్బవరం గ్రామానికి చెందిన ఒక కుటుంబం ప్రాణాలతో బయటపడింది. స్వల్ప గాయాలతో ఇద్దరిని హాస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే రెబ్బవరం గ్రామానికి చెందిన మొగలిశెట్టి రాజశేఖర్, కోటేశ్వరరావు , గీత వారిద్దరి పిల్లలు తేజశ్రీ, జ్యోతి తిరువూరు వెళ్లి తిరిగి వైరా వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జిపై నుండి కారు పడిపోవడంతో నుజ్జు అయింది. కాని ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన సంఘటన చూస్తే ఎలా బయటపడ్డారు అని ఆశ్చర్యాన్ని గురిచేసింది. ఎందుకంటే ప్రమాదం తీరు ఆ విధంగా కనిపిస్తుంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై రామారావు పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి 108లో చికిత్సకు తరలించారు. రోడ్డుపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ప్రజలు పెద్ద ఎత్తున వైరా బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు.

# పెరిగిన కౌలు వేలం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండల కేంద్రం లోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూముల కౌలు వేలం పాటలో ఈ ఏడాది కౌలు పెరిగింది. సర్వే నెంబర్ 60, 62 లోని 3.29 ఎకరాల భూమి కి సంబంధించి శుక్రవారం దేవాలయంలో వేలం పాటు కౌలు నిర్వహించారు. కాగా గతేడాది రూ.30 వేల కు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది నిర్వహించిన పాటలో రెట్టింపు పెరిగింది. రూ.67 వేల కు కౌలు లో సాధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కాముని శ్రీకాంత్, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, ఆలయ పూజారి శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు. నేడు రాజగోపాలస్వామి దేవాలయం భూమలు కౌలు వేలం మండల కేంద్రంలోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నటు ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తి గల రెతులు వేలం పాటలో పాల్గొన్నాలని సూచించారు.